మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1.00 ఎస్. ఎస్. శ్రీనివాస్: వేణువు 1-30 ఆంగ్లంలో వార్తలు 1-40 చిత్రసీమ 1.50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. మీ కోరిక పాటలు 2-30 బాలానందం 3.00 ప్రసార సమాప్తి

సా॥ 5-55 ప్రసార విశేషాలు 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6.15 ఉర్దూలో వార్తలు హైదరాబాద్, కడపలు మాత్రమే 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం 6-30 గ్రామసీమలు 7.00 తెలుగులో వార్తలు 7.15 తెలుగుపాట 7.30 చిత్రసీమ 7-45 మనసుపిన్న పాటకి 8-00 ఎస్ ఎస్. శ్రీనివాస్ వేణువు 8.45 హిందీలో వార్తలు కడప: కాపట్లకొండ మూడు 9.00 ఆంగ్లములో వార్తలు 9.15 సమస్యా పూరణం 9.30 అఖిల భారత సంగీత కార్యక్రమము ఢిల్లీనుండి రిలే 11.00 ఆంగ్లములో వార్తలు 11.05 వాతావరణ సూచన, జవాబుమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

217.4 మీ 1380 కిలోహెర్జ్

ఉ॥ 6-30 వందేమాతరం 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 హైదరాబాద్ సంగీత 7.00 భక్తిగీత 7-30 ప్రసార సమాప్తి.

మ॥ 2-00 చిత్రపటసీమ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 సుగంధసంగీత 2-30 కన్నడ కార్యక్రమము 2.55 విరామసంగీతం 3 00 ప్రసార సమాప్తి.

రా॥ 8.00 శాస్త్రీయ సంగీత 8-25 వాద్య సంగీత 8.45 హిందీలో వార్తలు 9.00 చిత్రపటసీమ 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమం 10-00 శాస్త్రీయ సంగీత 10 30 జవాబుమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, శ

గ్రామ పంచాయతీల ఎన్నికలు

మెదక్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఈ క్రిందివారు ఎన్నికైనారు.

మక్కారాజుపేట

సర్పంచ్: శ్రీ చక్రపాణి ఉప సర్పంచ్: శ్రీ అబ్దుల్ సమద్, మరి 7 గురు సభ్యులు

చందాయిపేట

సర్పంచ్ శ్రీ గోపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీ కె. లక్ష్మీనారాయణ, మరి 7 గురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

గొల్లపల్లి

సర్పంచ్ శ్రీ మహ్మద్ మునీరుద్దీన్ గోరి, ఉప సర్పంచ్ శ్రీ డి. తండ్రా రెడ్డి. మరి ఐదుగురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

చిన్న బిప్‌నూర్

సర్పంచ్ శ్రీ వి. కిష్టారెడ్డి. ఉప సర్పంచ్ శ్రీ కె. పోచయ్య. మరి 7 గురు సభ్యులు.

పోతాన్‌పల్లి

సర్పంచ్ శ్రీ కె. మల్లారెడ్డి ఉప సర్పంచ్, శ్రీ సిరిపిల్ల రాములు. మరి ఐదుగురు సభ్యులు.

వడియారం

సర్పంచ్ శ్రీ సంజీవరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీ ఎస్. లక్ష్మయ్య, మరి 7 గురు సభ్యులు.

హుజూరాబాద్

హుజూరాబాద్ తాలూకాలోని కమలాపురం గ్రామంలో గత ఆదివారం జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఈ క్రిందివారు ఎన్నికైనారు.

సర్పంచ్ శ్రీ వి. పున్నమచందర్, ఉపసర్పంచ్: శ్రీ కాజామియా. మరి 11 మంది సభ్యులు.

వికారాబాద్

వికారాబాద్ తాలూకా మన్నెగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా శ్రీ ఎస్. వర్సింలు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఉపసర్పంచ్: శ్రీ అకీంసాబు; మరి 7 గురు సభ్యులు ఎన్నికైనారు.

రెడ్డిపల్లి

సర్పంచ్ శ్రీ జి రాములు; ఉప సర్పంచ్: శ్రీమతి రాజమ్మ; మరి 6 గురు సభ్యులు.

అనంతసాగర్

సర్పంచ్: శ్రీ సి. నారాయణ; ఉప సర్పంచ్: శ్రీ నాగిరెడ్డి. మరి 4 గురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

కరీంనగర్ జిల్లా:

కోరుట్ల గ్రామపంచాయతీ ఎన్నికలు గత ఆదివారంనాడు జరిగాయి 15 నియోజకవర్గాలకు 54గురు అభ్యర్థులు పోటీచేశారు. ఈ క్రిందివారు నియోజకవర్గ వారీగా ఎన్నికైనారు.

(1)సిరిపురపు సంగారాం (2)సి. ప్రభాకర్ (3) నీలిరంగారాం (4) ఆడేపు సంగారాం (5) కడకుంట్ల సంగారాం (6) ఎ.అంజగౌడ్ (7) ఉప్పులపు సంగారాం (8) గుండేటి సంగారాం (9) పామాల సాయిలు (10) వై. ఇందిరాబాయి (11 మహ్మద్ అబుల్ జబ్బార్ (12) గులాంమొహియొద్దిన్ (1.3) ఎ ప్రభాకర్ రావు (14) అందె భూమయ్య 15 వై మణెమ్మ.

సర్పంచ్ ఎన్నికలలో సర్పంచ్‌గా ఉప్పులపు సంగారాం, ఉపసర్పంచ్‌గా ఎ. ప్రభాకర్ రావు ఎన్నికైనారు.

కరీంనగర్ ఎలక్ట్రిసిటీ రెవెన్యూ శాఖపై విమర్శ

వేములవాడ, జూన్ 11

వేములవాడ విద్యుత్ వినియోగదారులు సిరిసిల్ల కరీంనగర్‌లోని ఎలక్ట్రిసిటీ రెవెన్యూ శాఖల నిర్వహణపట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తపరచారు. వినియోగదారులకు ఎప్పటికో పాతబకాయిలు చెల్లించాలని నోటీసులను జారీ చేయడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తపరిచారు. ఆ నోటీసులలో ఏ నెల బిల్లు బకాయి ఉన్నారో తెలియచేయలేదని దాదాపు 41 మందికి ఈ నోటీసులు అందాయని ఇంతి మంది బిలు చెల్లించకుండా ఉన్నందుకు అధికారులు ఎలా సహించారో అర్థం కావడంలేదని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు

డీసెల్ వాడకంలో పొదుపు పాటించాలని రైల్వేల నిర్ణయం

న్యూఢిల్లీ, జూన్ 11

డీసెల్ నూనె వాడకంలో పొదుపు పాటించాలని రైల్వేమండలాల జనరల్ మేనేజర్ల సమావేశం నిర్ణయించింది.

రైల్వేలు యేటా 40 కోట్ల రూపాయలు విలువగల 25 లక్షల టన్నుల డీసెల్ నూనెను వాడుతున్నాయి

బొగ్గు వాడకంలో రైల్వేలు కొన్ని కాలంగా పొదుపు పాటిస్తున్నాయి

రాజకీయవాదుల ప్రసంగాలలో విజ్ఞానం పాళ్లు

కమిటీవేసి తేల్చాలని కేంద్రమంత్రి సూచన

మదరాసు, జూన్ 11 (పి.టి.ఐ)

రాజకీయవాదుల ప్రసంగాలలో విజ్ఞాన మెన్నిపాళ్లో తేలుగొనడానికి కమిటీ ఒకటి నియమించాలని కేంద్ర మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి సూచించారు.

రాజకీయ వాదులు ఈ రోజులలో కేవలం అర్థరహిత ప్రసంగాలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ అర్థరహిత ప్రసంగాలునిని మోసగించడానికి ఆయన జాతీయ యువసంఘటన తమిళనాడు విభాగాన్ని పారంభిస్తూ యువకులకు సలహాచెప్పారు.

యువతీ యువకులు గ్రామాలలోకి వెళ్ళి ప్రజాసేవచేయాలని, గ్రామస్థుల సమస్యలను పరిశీలించి పరిష్కార మార్గాలు సూచించాలనికూడా మంత్రి కోరారు.

సాలూర గ్రామ పంచాయతీ ఎన్నికలు

నిజామాబాద్, జూన్ 11

ఎడపల్లి పంచాయతీ సమితి లోని సాలూరా గ్రామ పంచాయతీకి గత ఆదివారం జరిగిన సాధారణ ఎన్నికలలో ఈ క్రిందివారు ఎన్నికైనారు.

సర్పంచ్: శ్రీ బి. సంగారాం ఉపసర్పంచ్: శ్రీ ఇ. సాయన్న. సభ్యులు: శ్రీయుతులు కె. సాయన్న, జె. శాంతియ్య, జె. గోపిరెడ్డి ఎల్. మాధురావు, ఎస్. దేవయ్య, డి. శాగాజి ఎస్. వి.ఎస్. రాజు, శ్రీమతి జి. లక్ష్మి వై. సంగుబాయి.

మందులదుకాణాల సిబ్బంది సంఘం

హైదరాబాద్, జూన్ 11

నగరంలోని మందుల దుకాణాల సిబ్బంది గత ఆదివారంనాడు కార్మిక నాయకుడు శ్రీ డి వెంకటేశం అధ్యక్షతన సమావేశమై హైదరాబాద్ మందుల దుకాణాల సిబ్బంది సంఘాన్ని స్థాపించి తగ్గిందివారిని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీ డి. వెంకటేశం, ఉపాధ్యక్షులు శ్రీ మహేంద్రకుమార్, శ్రీ కె. రామచందర్, కె. శంకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎన్. బాబు, కోశాధికారి శ్రీ పి. సత్యనారాయణ.

మరి 11 మంది సభ్యులను కూడా ఎన్నుకున్నారు.

మోటారు సైకిళ్ళ దొంగతనం కేసుల దర్యాప్తు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 11

గత సంవత్సరం, సంవత్సరముపైన కాలంలో రిజిస్టరయిన 30 మోటారు సైకిళ్ళ దొంగతనం కేసులలో నాలుగు కేసులను దర్యాప్తు చేసినట్లు నగర పోలీసు కమిషనరు శ్రీ అబుస్ సలాం ఖాన్ విలేకరులతో చెప్పారు

కార్లు దొంగతనాలకు సంబంధించిన మూడు కేసులను రికవరీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. అయితే వ్యక్తిత్వ దొంగలైన వారు వీటిని దొంగిలించలేదని, సరదాగా తీసుకొనికి ఎత్తుకుపోయారని శ్రీ సలాంఖాన్ తెలిపారు.

ప్రభుత్వ సిబ్బంది ఫిర్యాదులపై కేంద్ర అధికారుల పరిశీలన

హైదరాబాద్, జూన్ 11 పి.టి.ఐ

సీనియారిటి, ప్రమోషన్, వేతనాల స్కేళ్ళ నిర్ణయం మొదలైన వాటిలో రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల ఫిర్యాదులకు సంబంధించిన 250 కేసులను కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల బృందం ఇక్కడ పరిశీలించినది.

కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శుల బృందం ఆపరిశీలన జరిపిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి కూడా హాజరైనారు.

మూడు రోజులపాటు ఇక్కడ ఆ బృందం సమావేశాలు జరిపింది. అనంతరం ఆ బృందం సభ్యులు నేడు ఢిల్లీకి తిరిగి వెళ్ళారు.

ఎన్నికల ప్రచారం

(1వ పేజీ తరువాయి)

కోవాలని పిసిసి. అధ్యక్షుడు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు.

శ్రీ యాదగిరిని గెలిపించవలసిన ఆవశ్యకతను వివరిస్తూ నేడు ప్రకటన చేసినవారిలో శ్రీ ఎం. సత్యనారాయణ, ఐ.ఎన్.టి.యు.సి. అర్బన్ వెజింగ్ సెక్రటరీ శ్రీ కె. ఎస్. ఖాన్ కూడా ఉన్నారు

నాగమ్‌కృష్ణారావు ప్రకటన

ప్రజాసమితి అభ్యర్థి పక్షాన కూడా నియోజకవర్గం అంతటా ముమ్మరంగా ప్రచారం సాగుతుంది

శ్రీ నాగమ్‌కృష్ణారావు నేడొక పత్రికా ప్రకటన చేస్తూ శాంతియుత వాతావరణంలో వ్యాయంగా నిష్పాక్షికంగా ఎన్నికజరిగేటట్లుచూడడం ప్రతి పౌరుని విధ్యుక్తధర్మమని ఉద్ఘాటించారు. ప్రత్యేకవర్గాలు భయపెడుతున్నకొన్ని సందర్భాలు ఉన్నాయనీ, నిటివల్ల సదంతులు వ్యవహరించే ప్రమాదం ఉన్నదనీ ఆయన హెచ్చరించారు

ఈ ఉపఎన్నికి వ్యక్తుల మధ్యగాని పార్టీల మధ్యగాని జరుగుతున్న కేవలం ఎన్నికల యుద్ధమే కానీ యావత్తు తెలంగాణా ప్రజానీకానికి సంబంధించినదనీ ఆయన పేర్కొన్నారు

శ్రీ నాగమ్ కృష్ణారావును బలపరుస్తూ, ఆయనకు వోట్లు వేయవలసిన ఆవశ్యకతాన్ని వివరిస్తూ డా. కె. జి. ఎస్. మేల్కోటే, జి. వెంకటస్వామి, టింబర్ పరకుల సంఘం కార్యదర్శి వెంకటరాజు, విద్యార్థి నాయకులు టి. గోపాలసింగ్, పి. జె. నూరి, ఎమ్. ఎ. వహీద్, కె. ఎస్. అరిఫుద్దీన్ ప్రభృతులు ప్రకటనలు చేసారు

శ్రీ నాగమ్‌కృష్ణ విజయం చెందితే తెలంగాణా ప్రజల త్యాగాలను చిత్తశుద్ధిని [illegible] చించినవారలదని, అందువల్ల ప్రత్యేక రాష్ట్రవాదులందరూ ఆయనను బలపరిచాలని శ్రీ పి. జె. నూరి వివరించారు.

శ్రీ నాగమ్‌ను బలపరుస్తూ సికింద్రాబాద్ కళాశాల విద్యార్థి సంఘం తీర్మానించింది.

తెలంగాణా ప్రజాసమితి కార్యకర్తలు వివిధ ప్రాంతాలలో పాదయాత్రలు కొనసాగించారు. నేడు పాదయాత్రలు చేసినవారిలో శ్రీయుతులు వెంకటస్వామి ఎమ్. ఆర్. శ్యామరావు, ఘాసీఖానోషి, శివప్రసాద్, బాలయ్య, డి. యాదవరావు కూడా ఉన్నారు.

డాక్టర్ మేల్కోటే తమ ప్రకటనలో ప్రధాని అమ్రూతి ప్రణాళికలు జరిగిన తీరును అధిక్షేపించారు. కేంద్ర ప్రభుత్వమూ, రాష్ట్ర ప్రభుత్వమూ కూడా తమ వాగ్దానాలను నిలుపుకోనలేక పోయాయని ఆయన విమర్శించారు.

ప్రజాసమితి అభ్యర్థిని బలపరుస్తూ సంగపుత్రి సంఘం ఒక ప్రకటన చేసింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి సంఘం ఒక తీర్మానంలో శ్రీ నాగమ్ కృష్ణ అభ్యర్థిత్వాన్ని బలపరిచింది

ఎన్నికల జాబితాలో పొరపాటు

ఎన్నికల జాబితాలో కొన్ని పేర్లు తీసి పోవడం గురించి నేడు ముఖ్యమంత్రి పత్రికా గోష్ఠిలో ప్రస్తావన వచ్చింది. సంజీవరెడ్డి [illegible] వోటర్ల జాబితాలో కొన్ని పేర్లు లేవన్న విషయం తమకు [illegible] దృష్టికి వచ్చిందనీ, ఈ విషయమై దర్యాప్తు చేస్తున్నాననీ ముఖ్యమంత్రి చెప్పారు.

తెలంగాణ రక్షణలకు బంగం కలిగించినది నేటి సమితినాయకులే

నగరసభలో కార్మికమంత్రి జి. సంజీవరెడ్డి ఆరోపణ

హైదరాబాద్, జూన్ 11

తెలంగాణ ప్రజాసమితినాయకులు ప్రయత్నించారు రెడ్డి, వి బి రాజు, నూకల రామచంద్రారెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటినుండి ఇటీవలి దాకా మంత్రులుగా ఉన్నారని అసలు తెలంగాణ రక్షణల అమలులో ఏర్పడిన లోపాలన్నిటికీ కేవలం వారే బాధ్యులని మళ్ళీ ఈనాడు వారే తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించడం ఆశ్చర్యంగా ఉందని రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ జి సంజీవరెడ్డి శివాజీనగర్‌లో నిన్న బహిరంగ సభలో ప్రసంగిస్తూ వివరించారు

ఈ నాయకులు అసలు ఉద్యమానికి ప్రేరణ నిచ్చినవారు కారని. మధ్యన బ్యాండుమేళంలాగా వచ్చి చేరిన వారని తెల్పి కొన్నిస్వార్థ ప్రయోజనాలకోసం మలంగాణాను వీరు వదిలేటో ముంచడం ఖాయమని ప్రజలు వీరి రాజకీయ అవకాశవాదానికి గురికావద్దని శ్రీ సంజీవరెడ్డి విజ్ఞప్తి చేసారు.

ఎ. పి. సి. సి అధ్యక్షుడు శ్రీ పి. నరసారెడ్డి మాట్లాడుతూ ప్రధాని ఇందిరా గాంధీ నాయకత్వంలో అభ్యుదయ మార్గాన్ని అనుసరిస్తున్న కాంగ్రెసును బలపరచాలని తెలంగాణా వంటి వెనుకబడిన ప్రాంతాల సమస్యలు కాంగ్రెసు ప్రతిపాదిస్తున్న కార్యక్రమం ద్వారానే పరిష్కారం కావలసి అన్నారు.

విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మాటాడుతూ పెద్ద రాష్ట్రాలు, చిన్న రాష్ట్రాలు ఏర్పడాలో తేల్చుకోవలసిన సమయం వచ్చినదని, ప్రపంచమంతటా విశాల సమాఖ్యలకోసం తహతహ కన్పిస్తున్నదని విపరీతమైన సాంకేతిక అభివృద్ధివల్ల చిన్నదైపోతున్న ప్రపంచంలో చిన్న రాష్ట్రాలు ఎక్కడా ఇమడలేవని ఆయన అన్నారు

హోంమంత్రి శ్రీ జె. వెంగళరావు మాటాడుతూ ప్రజాసమితి కొన్ని ఊపిరి పీలుస్తున్నదన్నారు. ప్రజలను హింసపురికొల్పడం ద్వారా ప్రజాసమితికృతకమంగా ఊపిరి పోయడానికి సమితి నాయకులు ప్రయత్నిస్తున్నారని మళ్ళీ హింసాకాండ్యలే మనం ప్రారంభిస్తే ప్రభుత్వం నిరాక్షిణ్యంగా అణచివేయవలసి వస్తుందని హోమ్ మంత్రి హెచ్చరించారు

ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు చివరిన మాట్లాడుతూ ఎడతెగని హింసాకాండ్యమం ద్వారా తెలంగాణ ప్రజల ప్రయోజనాలను హానిచేకూర్చడమా లేక శాంతి సన్నివేశాలలో తెలంగాణ అభివృద్ధి చెందేట్లు చూడడమా ఈ రెంటిలో ఏదో ఒకటి తేలుకోవాలని అన్నారు

మాజీ మునిసిపల్ కౌన్సిలరు శ్రీ పెంటయ్య స్వాగతం చెప్పారు. మాజీ మేయర్ శ్రీ కొండారెడ్డి శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి ప్రభృతులు సమావేశంలో పాల్గొన్నారు

పటంచెరువులో 144 వ సెక్షన్

మెదక్, జూన్ 11

సంగారెడ్డి సబ్ డివిజన్ మెజిస్ట్రేట్ అండ్ రెసిడెన్సీ డివిజనల్ ఆఫీసర్ పటంచెరువులో నివృత్తినుండి నాలుగోరోజుల పాటు 144వ సెక్షను అమలు జరిపారు.

రెండు రాజకీయపార్టీలమధ్య వైషమ్యంవల్ల ఈపరిస్థితిమగ్గారు పరిస్థితులను అదుపులో ఉంచటానికి సంగారెడ్డి నుండి పోలీసు బలంకూడా వచ్చింది. పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టరు శ్రీ జె. ఎస్. శాస్త్రి, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ కె. జగన్నాథరావు పరిధిలోని సమయంలో కల్లోలితపరిస్థితిని చేజారకుండా రిచ్చిపోయిన జనాన్ని చెదరగొట్టారు.

కలకత్తాలో కుంభవృష్టి

కలకత్తా, జూన్ 11 (పి.టి.ఐ)

గత మూడురోజులుగా కలకత్తాలోను పరిసర ప్రాంతాలలోను తీవ్రవేగంతోకూడిన గాలులతో కుంభవృష్టి పడటంవల్ల ప్రజాజీవనం స్తంభించిపోయినది.

చీమలచెరువుపల్లిలో ఓటర్లపై కాల్పులు: ఆరుగురికి గాయాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 11

లక్కిరెడిపల్లి పంచాయతీ సమితి లోని చీమలచెరువుపల్లిలో ఓటర్లపై గత మంగళవారం మరొకవర్గం వారు జరిపిన కాల్పులను జరుపగా ఆరుగురు గాయపడినారనిఇక్కడికిఅధికారికంగా వార్త అందినది

పోలీసులు వచ్చి సమయానికి తర్వాత పోలింగు ప్రశాంతంగా జరిగింది ఈసంఘటనపై పోలీసులు కేసు రిజిస్టరుచేసి దర్యాప్తును ప్రారంభించారు.

ములుగు ప్రాంతంలో 70 శాతం పోలింగ్

నక్సలైట్ల హెచ్చరికవల్ల ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఎన్నిక కార్యక్రమనిర్వహణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 11

వరంగల్ జిల్లాలోని ములుగు ప్రాంతంలో గల 15 గ్రామ పంచాయతీలలోను 91 నియోజకవర్గాలలో 16 041 వోటర్లు గ్రామపంచాయతీఎన్నికలలో పాల్గొనటంతో ఈ ప్రాంతంలో నక్సలైటు పంచాయతీ ఎన్నికలు జరగకుండా విఘ్నాన్ని కల్గించి సాగిస్తానని వచ్చిన వదంతులు ఆచరణలో కన్పించకుండా పోయాయి

నక్సలైట్లకు సమాధానంగా నా అన్నట్లు ప్రజలు ముఖ్యంగా గిరిజనులు అత్యధిక సంఖ్యలో వోటింగ్ లో పాల్గొన్నారు. సుమారు 70 శాతం వోట్లు పోలయ్యాయి.

ములుగు ప్రాంతాన్ని ప్రభుత్వం కిలోలిత ప్రాంతంగా ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే.

ఈ ప్రాంతంలో మొత్తం 25 గ్రామ పంచాయితీలున్నాయి. వాటిలో పదింటికి ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఏకగ్రీవ ఎన్నికలలో గిరిజనులు ఐదు సీటు స్త్రీలు 28 సీట్లు, షెడ్యూలు కులాలవారు 24 సీట్లు సంపాదించారు

నక్సలైట్లకు అనుకూలురని భావిస్తున్న గిరిజనుల ప్రాంతంలో నేడు 18 నియోజకవర్గాలకు ఎన్నికలుజరిగాయి. వీటికి 30 మంది పోటీ చేశారు.

ఎన్నికలను ఏదోవిధంగా వాయిదా వేయించాలనుకున్న ఒకబృందమే ఎన్నికలు జరపరాదని నక్సలైట్ల పేరుతో బెదిరింపు లేఖలు వ్రాసినట్లు కొన్ని వర్గాలవల్ల తెలిసింది అయితే ఈలేఖలు వ్రాసిన బృందాన్నిగాని, దాని నాయకుడినిగాని గుర్తించటానికి వారు సుముఖతనబరిచలేదు.

తమ స్వార్థ ప్రయోజనాలకోసం ఎన్నికలను వాయిదా వేయించేందుకు వీలావహం సృష్టించటానికి కొందరు ప్రయత్నం చేసారని వారు చెప్పారు

పరీక్ష హాలునుండి జమ్మూ ఎల్.ఎల్.బి విద్యార్థుల వాకౌట్

జమ్మూ, జూన్ 11

ప్రశ్న పత్రం కఠినంగా, అసందర్భంగా ఉండటాన్నివ్యతిరేకిస్తూఇక్కడ నేడు ఎల్. ఎల్. బి. (ప్రివియస్) పరీక్షకు హాజరైన విద్యార్థులందరూ పరీక్షహాలు నుండి బయటకు వెళ్ళిపోయారు.

ప్రశ్న పత్రాన్ని గూర్చి విద్యార్థులు అల్లరి చేయటం వలన పరీక్ష హాలులో కొంతసేపు అనిశ్చిత స్థితి ఏర్పడింది.

విశ్వవిద్యాలయాధికారులు పరీక్షకు హాజరైన వందమంది విద్యార్థులను శాంతి పరచాలని ప్రయత్నించారు కాని అందరూ అల్లరిచేస్తూ హాలు నుండి వెళ్ళిపోయారు.





మిల్క్‌మేడ్ ప్రశస్తమైన మీగడతో నిండిన పాలు, పంచదార, A,D విటమినులు కలిపి. ఎప్పుడూ తాజా, ఎంతో శుద్ధమైనది.

నిరపాయకరము, శుద్ధము, ఎంతో సదుపాయము. కాఫీలో టీలో కమ్మదనాన్నిస్తుంది. తాజాయైన, సంపూర్ణమైన తియ్యటి పాల కొరకు ఒక భాగం నెస్‌లేవారి మిల్క్‌మేడ్ కండెన్స్‌డ్ మిల్క్‌లో రెండు భాగాల నీళ్ళు కలపండి. A,D విటమినుల భరితమైన మిల్క్‌మేడ్ సాధారణమైన పాలకన్న మంచిది. సరిగ్గా మీ శిశువుకు కావలసినది.

మిల్క్‌మేడ్ రుచికి ఆరోగ్యానికి మంచిది

NRM 5758

నెస్‌లేవారి ఉత్పాదనము

ఇప్పటికీ కొనుగోలు చేయటానికి ధరలు అందుబాటులో ఉన్నాయి

గవర్నమెంటు కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, హైదరాబాదు
ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు

ప్రకటన

సీనియర్ హిందీ పండిట్ ట్రెయినింగ్ కోర్సు (1970-71 లో చేరే నిమిత్తం అర్హులైన అభ్యర్థులనుంచి దరఖాస్తులను ఈ దిగువ అధికారి కోరుచున్నారు దరఖాస్తులను స్వీకరించుటకు ఆఖరు తేదీ 25.6.70

వయస్సు మరియు అర్హతలు:

1. 25.6 1970వ తేదీ నాటికి దరఖాస్తు దారుడు 16 మరియు 25 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి వుండవలెను

2. ఈ క్రింది అర్హతలలో ఏదైనా ఒక అర్హత కలిగిన అభ్యర్థులు కోర్సులో ప్రవేశానికి అర్హులు ఎ) సరోజిని నాయుడు యూనివర్సిటీనుంచి బి. ఎ. లేదా బి. ఓ. ఎల్. డి(గి. హిందీ ఒక స్పెషల్ సబ్జెక్టుగా కలిగి వుండవలెను.

(బి) మెట్రిక్యులేట్స్, హెచ్. ఎస్. సి, ఎస్. ఎస్. ఎల్. సి.తో పాటు స్టాట్యూటరీ యూనివర్సిటి నుంచి హిందీ లో ఒరియంటల్ టైటిల్ (బి. ఎతో సమానమైన టైటిల్ అయి వుండవలెను) కలిగి వుండవలెను.

(సి) బి. ఎతో సమానమైన పరీక్షకు డిపార్టుమెంటుచే గుర్తింపబడిన హిందీ పరీక్షలో ఉత్తీర్ణులయి వుండి మెట్రిక్యులేట్స్ కాని కాక మెట్రిక్యులేట్స్ కాని అయి వుండవలెను.

(డి) హైదరాబాద్ హిందీ ప్రచార సభ యొక్క హిందీ విద్వాన్.

(ఇ) దక్షిణ భారత హిందీ ప్రచార సభ, మద్రాస్, వారి భాషా ప్రవీణ.

(ఎఫ్) అలహాబాద్ యూనివర్సిటీ యొక్క సాహిత్య విశారద.

(జి) హిందీ విద్యాపీఠ్, దియోఘర్, వారి సాహిత్య అలంకార్ డిప్లోమా

క్రింద పేర్కొన్న ప్రోఫార్మా మీద దరఖాస్తును పూర్తిచేసి దిగువ అధికారికి పంపించ వలెను.

ఈ క్రింద పేర్కొన్న పద్దు క్రింద స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదులో రు.3/- చెల్లించి పుట్టుమచ్చ గలవారు దరఖాస్తును జతపర్చి పంపించ వలెను.

X XII ఎడ్యుకేషన్ ఎ. యూనివర్సిటి III రిజర్వేషన్ పరీక్షన్ ప్రొఫెషనల్ కాలేజెస్, హిందీ పండిట్ ట్రెయినింగ్ కోర్సు 1970-71 సంవత్సరానికి గవర్నమెంటు కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, హైదరాబాదు,

1. తండ్రిపేరుతో సహా పేరు.
2. తదితర వివరములు, పరీక్షలలో ఎ) అకడమిక్ (బి) హిందీ ఉత్తీర్ణత పొందిన సంవత్సరాల వివరాలతో సహా విద్యార్హతలు.
3. జన్మ తేదీ:
4. 25.6.1970వ తేదీ నాటికి వుండిన వయస్సు
5. యస్. పోస్టల్ చిరునామా

ట్రెయినింగ్ యొక్క నిబంధనలు:

1. ట్రెయినింగ్ కాలపరిమితి రెండు సెలలు.
2. కాలా అభ్యర్థులందర్ని గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, హైదరాబాదు పద్ద సెలెక్షన్ కమిటి ఇంటర్వ్యూ చేయును. వారి ఇంటి మీద కార్డులు పంపింత బడును

(3) దరఖాస్తు పత్రంలో అన్ని వివరాలను పొందుపరిచి పోయినా, తప్పు దస్తూరితో పోయినా, తప్పు దస్తూరితో పోయినా అట్టి దరఖాస్తులు తిరస్కరింత బడును.

(4) ఇంటర్వ్యూ సమయంలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను అభ్యర్థులు తమతో కొని రావలెను

(5) సెలెక్ట్ అయిన అభ్యర్థులు కాలి తాను పోటీనుబట్టి పై తిరిగించబడు తము పలితమును తెలుపు కొనుటకు అభ్యర్థులు తమ స్వంత ఏర్పాట్లు తమ తాము చేసుకొని వలెను.

సెలెక్టు అయిన అభ్యర్థులకు సెలకు రు. 50/- చొప్పున స్టైపండ్ (ట్రెయినింగ్ కాలంలో) వసతుల నిబంధన, విద్యార్థుల నిబంధన వాటికి లోబడి ఇవ్వబడును

7) సెలెకు అయిన అభ్యర్థులు ప్రవేశం కాలములో నిబంధనల ప్రకారం ఒక అగ్రిమెంటును. సెక్యూరిటి బాండును, ఎగ్జిక్యూట్ చేయవలెను

8) సెలెక్టు అయిన అభ్యర్థులు ప్రవేశము కాలములో కాలేజీలో ప్రత్యేక రుసుమును రు, 46 40లను చెల్లించ వలెను

9) వివాహితులయిన స్త్రీ అభ్యర్థుల విషయంలో అయితే భిన్నమంచి తీసుకున్న "కో అబ్జక్షన్ సర్టిఫికెట్" కాలేజీలో ప్రవేశించు కాలములో ఆమె గర్భవతిగా లేదని ధృవపరుచు మెడికల్ ఆఫీసర్ ఇచ్చిన సర్టిఫికెట్ ను జతపర్చ వలెను.

ప్రిన్సిపాల్
గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్
ఎడ్యుకేషన్
హైదరాబాదు-28

రష్యా అమెరికాల మైత్రివల్ల ప్రపంచ శాంతికి దోహదం

కొసిగిన్ ప్రకటన: ఇండోచైనా, పశ్చిమాసియా సమస్యలపట్ల వాషింగ్టన్ విధానాలపై విమర్శ

మాస్కో, జూన్ 11 (ఎపి)

సోవియట్ ప్రధాని అలెక్సీ కొసిగిన్ అమెరికాను, చైనాను నిశితంగా విమర్శించారు. ఐతే ఆ రెండు దేశాలతో సంబంధాలను మెరుగుపరచుకోవడానికి సోవియట్ ప్రభుత్వం యత్నిస్తుందని కూడా అన్నారు

అమెరికా ఇండోచైనాతో అనుసరిస్తున్న విధానం న్యాయాలాపాటి విధానమనీ దానికి భవిష్యత్తు అంటూ లేదని కొసిగిన్ ప్రధాన ప్రసంగంలో విమర్శించారు.

అమెరికా ఇజ్రాయెల్‌కు మద్దతు నిస్తూ, పశ్చిమాసియా సమస్యను న్యాయమైన, శాంతియుతమైన పద్ధతులలో పరిష్కరించుకోవాలన్న అభిమతాన్ని చూపనివ్వకుండా ప్రోత్సహిస్తున్నదని కూడా అయన ఆరోపించారు

సుప్రీమ్ సోవియట్ (రష్యా పార్లమెంటు)కు పంపిన ఆదివారం జరుగుతున్న ఎన్నికలలో కొసిగిన్ ఒక అభ్యర్థిగా మాట్లాడుతూ, రష్యా-చైనా సంబంధాలను మెరుగుపరచుకోడానికి, ముఖ్యంగా ఇరుదేశాలమధ్య పీకింగ్ లో జరుగుతున్న సరిహద్దు తర్కలలోని వివాదాలను పరిష్కరించుకోవడానికి సోవియట్ ప్రభుత్వం యత్నిస్తుందని కూడా అన్నారు.

అమెరికా-చైనాతోను, చైనాతోను సంబంధాలను మెరుగుపరచుకోవడం అభిలషనీయమనీ ఈ విధానం ప్రపంచ శాంతికి దోహదం చేస్తుందని సోవియట్ ప్రభుత్వం విశ్వసిస్తున్నదని అయన చెప్పారు

ఇండో-చైనా సమస్య

వియత్నాంనుండి పరిపరి పాలకులనుండి అమెరికన్, దాని మిత్రదేశాల సైన్యాలు తక్షణం వైదొలగడమే ఇండోచైనా సమస్యకు ఏకైక పరిష్కారమన్నారని కొసిగిన్ అన్నారు.

ఇండోచైనా పశ్చిమాసియా సమస్యల విషయంలో ఉద్రిక్తతలను తగ్గించే విధంగా కొత్త ప్రతిపాదనలను అమెరికాయే సూచించాలని సోవియట్ ప్రధాని అన్నారు

సోవియట్ వైఖరిలో కొత్తదనమేమీ లేదు అయిన సూచించలేదు కాని అమెరికా సోవియట్ సంబంధాలు మెరుగు పడాలనే విషయాన్ని ఆయన ఆమోదించారు.

అమెరికా, సోవియట్ యూనియన్ లు మధ్య సుహృద్భావ వాతావరణ సంబంధాలు ఏర్పడడం, ఉభయ దేశాలలోని ప్రజల ప్రయోజనాలకే కాక మొత్తం ప్రపంచ ప్రజల ప్రయోజనాలకు తోడ్పడగలదని సోవియట్ ప్రభుత్వం విశ్వసిస్తున్నదని కొసిగిన్ చెప్పారు.

చైనా గురించి మాట్లాడుతూ రష్యా-చైనా సంబంధాలలో దిగజారుడు ధోరణిని అరికట్టాలన్న ఉద్దేశంతో సోవియట్ ప్రభుత్వం తన విధానాలను రూపొందించుకుంటున్నదనీ ఇరు దేశాల మధ్య సంబంధాలను మామూలు స్థాయికి మెరుగుపరిచుకోవాలన్న దే రష్యా అభిలషితమని కొసిగిన్ అన్నారు.

కలకత్తాలో ఏడుగురు నక్సలైట్‌ల అరెస్టు

కలకత్తా జూన్ 11 (యు.ఎన్.ఐ)

పరిపరి పరగణాల జిలాలోని లెనిన్ సరణి కాలనీనుండి మంగళవారం రాత్రి ఏడుగురు నక్సలైట్ యువకులను పోలీసులు అరెస్టు చేసారు.

ఈ అరెస్టయిన వారిలో ప్రత్యేకమైన కేసులలో అరెస్టు కాకుండా ఉన్న ముగ్గురు వ్యక్తులు కూడా ఉన్నారు.

లెనిన్ సరణి కాలనీ అల్లర్లు ఎక్కువగా జరిగే ప్రాంతమనీ, ప్రభుత్వపారిశ్రామిక పోలీసులు ఆ ప్రాంతంలో దాడి జరుపుతరని పోలీసు సూపరింటెండెంట్ తెలిపారు

రాజార్ హాట్ పోలీసు సేవన్ ప్రాంతంలో మరి నలుగురు నక్సలైట్‌లను కూడా పోలీసులు అరెస్టు చేసారు

హుస్నాబాద్ గ్రామ పంచాయతీ నూతన కార్యవర్గం

హైదరాబాద్ జూన్ 11

రాజేంద్రనగర్, పంచాయతీ సమితి హుస్నాబాద్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్‌గా శ్రీ తేళ్ళలక్ష్మీనారాయణ శ్రీ పట్నం పద్మనాభం ఎన్నికయారు శ్రీ మక్కల మైసయ్య శ్రీ ఎస్. బంగారయ్య శ్రీ మక్కల యల్లయ్య, శ్రీ ఎ జగన్నాథం, శ్రీమతి దేవరశెట్టి పద్మమ్మ సభ్యులు.

ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ సెగాలో బౌద్ధభిక్షువు ఆత్మాహుతి

సైగాన్ జూన్ 11 (ఎపి)

వియత్నాంలో శాంతి స్థాపనకు విజ్ఞప్తి చేస్తూ, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంపట్ల తీవ్ర నిరసనను ప్రకటిస్తూ 74 సంవత్సరాల బౌద్ధ భిక్షువు నిన్న ఆత్మాహుతి చేసుకున్నారు

గత వారంలో కూడా ఇదే కారణంతో బౌద్ధ యువతి ఆత్మాహుతికి గురైంది.

గుజరాత్‌లో మరో ఇద్దరు శాసన సభ్యుల పార్టీ ఫిరాయింపు

అహ్మదాబాద్ జూన్ 11 (యు.ఎన్.ఐ)

మరో ఇద్దరు ప్రతిపక్ష సభ్యులు పార్టీలు మారినట్లు గుజరాత్ విధాన సభలో స్పీకరు ప్రకటించారు

శ్రీ ఠాకోర్ భాయి ఎస్. పటేల్ స్వతంత్ర పార్టీనుండి రాజీనామా చేసి, ఇండిపెండెంటుగా తమ స్థానాన్ని కేటాయించవలసిందిగా కోరారు. మరొకరు ఇండిపెండెంటు శాసన సభ్యుడు శ్రీ మనహర్ చావడా. శ్రీ చావడా ఇటీవలే ప్రతిపక్ష కాంగ్రెసు నుండి మరో ఐదుగురు సభ్యులతో పాటు రాజీనామా చేసి ఇండిపెండెంటుగా వ్యవహరిస్తున్నారు. ఆయనిప్పుడు తిరిగి మాతృ సంస్థ ప్రతిపక్ష కాంగ్రెసులో చేరారు

స్వతంత్రపార్టీనుండి వేరిన రెండవ రాజీనామా తన మంత్రివర్గంలోనే శ్రీ శంకర్ భాయి జేరా రాజీనామా చేసి ఇండిపెండెంటుగా వ్యవహరించడానికి నిర్ణయించుకున్నట్లు స్పీకరు ప్రకటించి ఉన్నారు

శ్రీ చావడా తిరిగి ప్రతిపక్ష కాంగ్రెసులో చేరడంతో అధికారంలో ఉన్న ఈ పార్టీ బలం 87 కు పెరిగింది. విధాన సభ మొత్తం సభ్యుల సంఖ్య 168.

జూన్, 15 16 తేదీలలో విధాన సభలో తన కు వచ్చే విశ్వాస రాహిత్య తీర్మానం వోటుకు పెట్టగలయితే మరో నలుగురు ఇండిపెండెంటు తమకు సహకరించగలరని అధికార పార్టీ వారు విశ్వసిస్తున్నారు

సేట్ బ్యాంక్ అధికారి సారంగపూర్ రాక

నిజామాబాద్, జూన్ 11

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. ఆర్. రంగాచారి రావు గత సోమవారం సాయంత్రం సారంగపూర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ సందర్శించారు నిజామాబాదు పారిశ్రామిక వేత్తల సమాధ్యక్షుడు శ్రీ బి. కృష్ణారెడ్డి, కార్యదర్శి శ్రీ రామపతిరెడ్డి ఆయనకు స్వాగతం చెప్పారు. శ్రీరంగాచారి రావు పారిశ్రామిక వేత్తల సమావేశంలో ప్రసంగించారు. రాష్ట్ర పరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ జి కృష్ణమూర్తి కూడా ఆ సమావేశానికి హాజరైనారు

నిజామాబాద్ పర్తి సమంచారు బ్యాంక్ పారిశ్రామికులకు గురించి, ఇతర ఇబ్బందులను గురించి శ్రీ తిమ్మాపురం రావుకు విజ్ఞాపన చేశారు.

ఎక్కువ మందికి పని కల్పించడానికి సమగ్ర కార్యక్రమం

నిర్దిష్టమైన సూచనలు చేసూ ప్రధానికి రాష్ట్రపతి వి.వి. గిరి లేఖ

న్యూఢిల్లీ జూన్ 11 పిటిఐ)

రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి ఒక లేఖ వ్రాస్తూ దేశంలో పేరిపోయున్న నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఆచరణ శక్తి మరియు లక్ష్యంగా సమగ్రమైన కార్యక్రమాన్ని రూపొందించవలసిందిగా కోరారు

నిరుద్యోగ సమస్య పరిష్కారానికి చేపట్టవలసిన కార్యక్రమాల కోసం రాష్ట్రపతి తన లేఖలో కొన్ని ప్రతిపాదనలు కూడా సూచించారు

"లక్షలాది జనానికి ఉపాధి కల్పన" అనే విషయంపై తాను రచించిన ఒక గ్రంథం ఆధారంగా శ్రీ గిరి ప్రధానికి ఈ లేఖ వ్రాసారు

రాష్ట్రపతి చేసిన సూచనలపై వివిధ మంత్రిత్వ శాఖలు పరిశీలన జరుపుతున్నాయి భూమిని సాగుచేయడంలోనికి తీసుకురావడం, గ్రామపరిశ్రమలు నెలకొల్పడం మన చిన్న పారిశ్రమ కేంద్రం నడపడం నిర్మాణం, చిన్న నీటి పారుదల పథకాలు, భూసారి పరీక్షణ పరిధుల నిర్మాణం గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా మొదలైన రంగాలలో సాంప్రదాయ పథకాలను చేపట్టాలని రాష్ట్రపతి సూచించారు. గ్రామాలలో గృహ నిర్మాణంలో పంచాయతీల సహాయంతో సత్వర కార్యక్రమం అమలు పరచాలని కూడా ఆయన సూచించారు.

జిల్లా, తాలూకా, బ్లాకు, గ్రామ స్థాయిలో సమగ్ర పథకాలను రూపొందించాలని; ఆ సమగ్ర పథకాలు బహుముఖ సాధన సహకార సంఘాలకు సంబంధించినవై ఉండాలని; భూ యజమాని సాగు బడికింద తీసుకురావడం, ట్రాక్టర్ల ద్వారా సాగు పద్ధతిని ప్రవేశపెట్టడం, నీటి వనరులు కల్పించడం, వ్యవసాయంలో అభివృద్ధికరమైన పద్ధతుల నవలంబించడం ఈ సహకార సంఘాల కార్యక్రమమై ఉండాలని శ్రీ గిరి సూచించారు నిరుద్యోగులుగా ఉన్న విద్యావంతులకు ఈ సంఘాలు తమ కల్పించగలుగాలని ఆయన స్పష్టపరచారు.

అందరికీ పని కల్పించాలన్న ప్రపంచ మానవ హక్కుల ప్రకటన లోని సూత్రానికి భారతి గ్రామీణాంచలాలలో ఆదిశ సూత్రాలలోని ఉపాధి కల్పన పంబంధించిన ప్రతిపత్తి ప్రధానమైన విస్తృతమైన రూపాన్నిస్తూ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి గత సంవత్సరం మే తన అభిప్రాయాలను ప్రతిపాదించారు.

నిరుద్యోగ సమస్య గురించి ప్రధాని శ్రీమతితో ఐ ఎల్ ఓ డైరక్టర్ జనరల్ తోను, ఇతర అధికారులతోను సంప్రదించడానికి శ్రీ గిరి తన లేఖ ప్రతులను కూడా తీసుకు వెళ్ళారు.

పాకిస్తాన్‌నుండి రోజుకు 500 మంది శరణార్థుల రాక

న్యూఢిల్లీ జూన్ 11 (పి.టి.ఐ)

భారత సరిహద్దుకు తూర్పు పాకిస్తాన్ నుండి వలస వస్తున్న అల్పసంఖ్యాక వర్గం సంఖ్య పశ్చిమ బెంగాల్‌లో పెరిగి పోయినట్లు తెలుస్తున్నది

గత పక్షం రోజులలో సుమారు 76 వేల మంది కాందిశీకులు వలస వచ్చారు రోజుకు 500 మంది చొప్పున వలస రావడం జరుగుతున్నది

పోయిన యౌవనము

బలము, ఉత్సాహము యౌవనము పొందుటకు గాను శ్రీ పురుష సంబంధి రహస్య సమస్యల వ్యాధుల నివారణ కొరకు గాను మీరు వ్యయం గా

డాక్టర్ చౌదరి కన్సల్టేంట్ రజిస్టర్డ్ గా రోజు ఉదయం 9-00 నుండి 1.00 గంట మరియు మధ్యాహ్నం 3-00 నుండి 8-00 గంటలవరకు సంప్రదించండి.

రాయల్ డిస్పెన్సరీ
వారంగల్ టాకీస్ ఎదుట
కాంబాగ్ రోడ్, హైదరాబాద్

నోటీసు

ఎయిర్ ఫోర్స్ స్టేషన్ చేరంపేట, ఉద్యోగి అయిన శ్రీ షేక్ బాబ్. వాచ్ మన్, గన్" వద్దగల 150.ఇందు మూలముగా తెలియ జేయునది ఏమనగా. "ఎటి అధికారము లేకుండా నీవు 1970 ఫిబ్రవరి 20వ తేదీనుంచి డ్యూటీ నుంచి గైర్ హాజరయినావు" అతడి శాశ్వత చిరునామా అయిన హౌస్ నం: 222 మలేపల్లి, ఎర్రబజారు ఖైరతాబాదు, హైదరాబాద్‌కు 1970 ఏప్రిల్ 21 25 తేదీలలో పంపిన లేఖలు (అతడిని డ్యూటీకి హాజరుకమని ఆదేశము) డెలివరీ కాకుండా అట్టి వ్యక్తి లేని పోవడ అనకారణంచేత రిమార్కులతోపాటు తిరిగివచ్చినవి ఆ అతడిని సర్వీసునుంచి ఎందుకు తొలగించరాదో ఈ నోటీసు ప్రచురించబడిన నెలరోజుల లోపల సోకాజ్ నోటీసు ఇవ్వవలసిందిగా ఆదేశించాడమనుకున్నది

ఆతడినుంచి ఎటిజవాబు రాకపోయినట్లయితే, నోటీసు పీరియడ్ ముగిసిన వెంటనే అతడి సర్వీసెస్ టెర్మినేట్ చేయబడును.

davp-682 (79) 70

1, 2, 3, రూపాయలలో వస్తువులను తక్షణమే పొందండి

ఈ క్రింద పేర్కొన్న విలువైన వస్తువులను పొందుటకు 1 2 లేదా 3 రూపాయలు పెట్టుబడి పెట్టండి

రేడియోలు, ట్రాన్సిస్టర్ ఫ్రాన్స్ రేడియోలాలు ఉక్కుపెట్టెలు సెయిన్ లెస్ స్టీలు వస్తువులు. సైకిల్స్, సూయింగ్ మెషీన్స్, సోఫాసెట్లు, టేపర్ రికార్డర్ మొదలైనవి.

లేదా మీరుకోరుకున్న మరే వస్తువు లైనాసరే మా స్కీములో చేరండి;

డా తేదీ: 12-6-70

ముఖ్య ప్రకటన:

10-6-70 తేదీన కాని అంతకు ముందు గాని తమ సెలవరి వాయిదాలను చెల్లించవలసినదిగా పబ్బులను అభ్యర్థించుచున్నాము.

చెల్లించని పబ్బుని పేరు లక్కీ డ్రాలో చేర్చబడదు.

ఆదివారాలుకూడా ఆఫీసు తెరిచి ఉంచబడును.

సం పదించండి 55401

శాంతి ఎంటర్ ప్రైజెస్

యూనివర్సిటీరోడు. గాంధీ విగ్రహం పద్ద, నారాయణగూడ
హైదరాబాదు-29, ఎ పి

(Khan & Sons)

టెండరు నోటీసు

ఈ క్రింద పేర్కొన్న డిపార్టుమెంటల్ అమలుకొనుటకు నోటీసు చేయబడిన టెండర్లు, 15-7-1970వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపల డిప్యూటీ డైరక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అనంతపూర్ (ఆంధ్ర) వర్రావుపేట వారికి అందువట్టుగా, కోరబడుచున్నవి.

యూనిట్ పేరు	టెండర్స్ క్రింది వారిమంచి పొందవలసినవి
1. బ్యాండేజ్ అండ్ గాజ్ కాటన్ యూనిట్ తాడిపత్రి	డిప్యూటీ డైరక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ (రూరల్ ఇండస్ట్రియలైజేషన్) అనంతపూర్ జిల్లా.
2. పెయింట్స్ అండ్ వార్నిషెస్ యూనిట్, గాయల చెరువు	
3 డైహౌస్ అండ్ డిజైన్స్ సెంటర్ దర్శివరం	
4 కామన్ ఫెసిలిటి సెంటర్ ఇన్ కార్పెంట్రీ-యాడికి మరియు దర్శివరం పద్ద	
5 గుత్తి అండ్ ఆర్కిమూరు పద్ద కామన్ ఫెసిలిటి సెంటర్ ఇన్ లెదర్ గుడు.	
1 తురకగిరిపద పెయింట్స్ అండ్ వార్నిషెస్ యూనిట్	డిప్యూటీ డైరక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ (రూరల్ ఇండస్ట్రియలైజేషన్) కర్నూలు జిల్లా
2. తువగిరిలో డి హై డెవన్ ఆఫ్ కాస్టర్ ఆయిల్ యూనిట్	
3. డైహౌస్ అండ్ డిజైన్స్ సెంటర్, పోరుమామిళ్ల	
4 తువగిరిపద పామిరాపోడక్ట్స్ యూనిట్	
1 రాణపవరంపద పెయింట్స్ అండ్ వార్నిషెస్ యూనిట్	డిప్యూటీ డైరక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ (రూరల్ ఇండస్ట్రియలైజేషన్) నెల్లూరు జిల్లా
2 ఫిరంగిపురం పద ప్రొడక్ట్స్ యూనిట్‌తో సహా డైహౌస్ అండ్ డిజైన్స్ ఎక్స్‌టెన్షన్ సెంటర్	
3 నర్సారావుపేట పద్ద కామన్ ఫెసిలిటి సెంటర్ ఫర్ లెదర్ గుడ్స్	
4 సంతమగులూరు ఇప్పుడుపు గోలు జిల్లా పద్ద కామన్ ఫెసిలిటి సెంటర్ ఫర్ టానింగ్	

ఆదే రోజున అనగా 15-7-1970వ తేదీన మధ్యాహ్నం 3-30 గంటలకు టెండర్లను అసిస్టెంట్ డైరక్టర్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ వారు డిప్యూటీ డైరక్టర్ ఆఫీసులో హాజరయిన ప్రతినిధుల సమక్షంలో తెరచెదరు ఎటి కారణములు చూపెటకుండానే ఏ టెండరునైనా తిరస్కరించు అధికారం ఈ దిగువ అధికారికి కలదు

టెండరు మరియు మెషినరీ ఎక్విప్‌మెంట్ల యొక్క స్పెసిఫికేషన్స్ కావలసినచో అయా ప్రాజెక్టుల డిప్యూటీ డైరక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్‌కు రు 5 అయిదు రూపాయలు మాత్రమే చెల్లించి 10-7-1970వ తేదీన కాని అంతకు ముందుగా గాని దరఖాస్తు చేయవచ్చును

(సం) (ఎమ్. ఆర్. పాయ్)
డైరక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్

కవర్లపై స్టాంపులు అంటించే పద్ధతి

న్యూఢిల్లీ, జూన్ 11

తపాలా బిళ్ళలు ఉండే కాగితపు చుట్టూ అంటుకు జిగురుకలిగిన తేలికగా తిమ్ము ఉంటుంది. ఆ కాగితం క్రింది భాగంలో ఇండియా సెక్యూరిటీ ప్రెస్, నాసిక్ రోడ్, అనే పదాలు ముద్రించబడి ఉంటాయి. పైన భాగంలో జిగురు ఉండే తేలికగా తిమ్ము కుండలు, ఉత్తరాలు మూసివేసినప్పుడు అవి ఊడిపోకుండా ఉండేందుకు కొంతమంది అంటిస్తున్నారు. దీనివలన తపాలా శాఖ వారికి ఇబ్బంది కలుగడమూ, పరిరక్షణ చిహ్నాలకు తగిన పర్లు చేరకుండా ఇండియా సెక్యూరిటీ ప్రెస్ కు చేయతున్నాయి. కాబట్టి ఇండియా సెక్యూరిటీ ప్రెస్, నాసిక్ రోడ్ అనే పదాలు కలిగిన ఈ కాగితం ముక్కలను కవర్లను మూసివేసేటప్పుడు అంటించవద్దని తెంతి, తపాలా శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

బంజపల్లి రోడ్డుకు ప్రారంభోత్సవం

నిజామాబాదు, జూన్ 11

రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ పురుషోత్తమ రెడ్డి గత సోమవారం నాడు నిజామాబాద్, బాన్సువాడ కల్పి 58 వేల రూపాయల వ్యయంతో నిర్మాణమైన అత్కంపేట - బంజపల్లి రోడ్డుకు ప్రారంభోత్సవం చేశారు అనంతరం నీటిపారుదల శాఖాధికారులతో కలసి పల్లవాగు, వేంపలి రిజర్వాయర్, పిల్లవాగు, కాంకాపూర్ రిజర్వాయర్, కాలువ శాఖ స్థలాలను సందర్శించారు. కాలువలలో నీటి పారుదల అయ కట్టు భూములకు నీటి సరఫరాను గురించి మంత్రి అధికారులతో చర్చించి భవిష్యత్ కార్యక్రమాలను సూచించారు.

ఆతరువాత సాయంకాలం బాన్సువాడలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ తత్వేళ తెలంగాణా ఉద్యోగాన్ని విస్తరించి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తి అవసరాన్ని విశదీకరించారు.

ఆఖరు వేలం

ఆస్తి వెంటనే స్వాధీనము చేయబడును

మోజంజాహీ మార్కెట్ గోషామహల్ పద్దనం. 14-1 457వల పెద్దభవనం1970 జూన్ 14వ తేదీన ఉదయం 1 గంటకు ఆఖరు పాటగా వేలము చేయబడును. ఆస్తి వెంటనే స్వాధీనము చేయబడును ఈ భవనం 400 చదరపు అడుగుల విస్తీర్ణంగల ప్రాంతములో ఉన్నది నెలకు రు. 300 ఆదాయము తేచును.

ఎస్టేట్ (సేల్స్) కార్పొరేషన్
కొత్త హ్యాండ్లూమ్ లాడ్జిలోపల,
మోజంజాహీ మార్కెట్,
హైదరాబాద్, ఫోన్ 51891



నమ్మకమైన చికిత్స

తీర్థకోశ సంబంధమైన అనారోగ్యాలు, ఆలి లేకపోవుట పాట ఉబ్బరము గుండెలలో మంట, విరోచనము వాంతులు పులి త్రేన్పులు అజీర్తి కడుపునొప్పి కడుపులో పండు మెయి పుళుగుల వరిగుల బలహీనత, చర్మ వ్యాధులు, మూర్ఛలు, స్త్రీల ప్రదర వ్యాధులు ఎట్టి స్థితిలోనున్నను నివారణ చేయబడును.

వివరములకు:
రవీంద్ర వర్కింగ్ హోం (రిజిస్టర్డ్)
చీరాల ఒంగోలు జిల్లా ఎ. పి.)

మత తత్వంపై సమైక్య పోరాటానికి షేక్ అబ్దుల్లా పిలుపు

శ్రీనగర్ జూన్ 11 (పి. టి. ఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఇచ్చిన పిలుపునుసరించి మతోన్మాద నిర్మూలనకు పోరాటం సాగించవలసిందిగా శ్రీ షేక్ అబ్దుల్లా కాశ్మీర్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు

నిన్న పీపుల్స్ కాన్ఫరెన్స్ లో ప్రసంగిస్తూ అన్ని మతి పక్షాల వారి ప్రయోజనాలను పరిరక్షించే రీతిలో కాశ్మీర్ సమస్యా పరిష్కారాన్ని రూపొందించాలని ఆయన అన్నారు.

దేశంలో కమ్యూనిస్టులు మినహా సెక్యులర్ శక్తులు లేవని పీపుల్స్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ అలీమహమ్మద్ ప్రకటించిన అభిప్రాయాలను శ్రీ షేక్ అబ్దుల్లా తీవ్రంగా వ్యతిరేకించారు.

మతోన్మాద శక్తులతో పోరాటం సాగించడానికి దేశంలో సంఘటిత కావడంలేదని అనుకోవడం పొరపాటని కూడా ఆయన అన్నారు.

కోట కొలది హిందువులు మతిత్రాలను గురించి ఎంతో ఆందోళన పడుతున్నారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం సాగించడానికి వారంతా కృతనిశ్చయులై ఉన్నారు. అలాంటి ప్రజానీకాన్ని సమీకరించి కార్యోన్ముఖులను చేయాల్సిన అవసరం ఇప్పుడు ఉన్నదని ఆయన అన్నారు.

ప్రధాని ఇందిరాగాంధీ మతోన్మాదంపై యుద్ధం ప్రకటించారని శ్రీ షేక్ అబ్దుల్లా చెబుతూ, అలాంటి పిలుపు ఆమె నుండి వచ్చినప్పుడు మనం కేవలం ప్రదర్శకుల మాదిరిగా ఉండిపోదామా అని ఆయన ప్రశ్నించారు.

సైనిక తిరగబాటుచెందిన ఆర్.ఎస్.ఎస్. శివసేన లాంటి సంస్థలను వ్యతిరేకంగా జరిగేపోరాటంలో ప్రజలందరూ పాలుపంచాలని ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్యను సైనిక పరిష్కారం అని శ్రీ షా నవాజ్ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ పార్లమెంట్ లో ముస్లిమ్‌లు పాకిస్తాన్‌లో చేరాలని వోటు చేస్తే, శిక్షలు, హిందువులు భారతదేశం కొరకు వోటు చేస్తారని ఆయన అన్నారు. అందుచేత ఆదృశ్యంతో సమస్యను పరిశీలించరాదని ఆయన అన్నారు.

కొంతమంది ప్రజలు తమను దుర్భాషలాడుతున్నదీ, తప్పుదారి పట్టించడానికి యత్నిస్తున్న సంగతి తమకు తెలుసుననీ, అయినప్పటికీ విజయితీ చివరకు జయిస్తుందని షేక్ అబ్దుల్లా అన్నారు.

స్వంత పనులకు సిబ్బంది వినియోగం పట్ల విమర్శ

హైదరాబాదు, జూన్ 11

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ జాంబల్లికాళ్ళ శాఖ గత శుక్రవారంనాడు శ్రీ ఛార్లెస్ జాన్ అధ్యక్షతలో సమావేశమైంది.

అధికారులు తమ స్వంత పనులకోసం సిబ్బందిని ఉపయోగించుకుంటున్నారని శ్రీ జె. వెంకయ్య ఆరోపించారు.

సంవత్సరకాలం అయినా యూనిఫాం కుట్టుకూలి యివ్వలేదని ఉపాధ్యక్షుడు శ్రీ ఉస్మాన్ ఖాన్ అన్నారు.

త్వరలో తమ కోర్కెలు నెరవేర పోతే నిరసన ప్రదర్శన ప్రారంభించాలని యూనియన్ నిశ్చయించింది.

మహబూబ్‌నగర్ విద్యా శాఖాధికారికి వీడ్కోలు

మహబూబ్‌నగర్, జూన్ 11

జిల్లా విద్యాశాఖాధికారి జిల్లా గెడ్డి మామిడి శ్రీమతి కులరాజాపోల్ మహబూబ్‌నగర్ నుండి బదిలీఅయిన సందర్భంగా మహబూబ్‌నగర్ జిలా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అధికారులు పబ్బులు ఇటీవల ఆమెకు విడ్కోలు సభ ఏర్పాటుచేశారు. శ్రీ ఎ దక్షిణామూర్తి, శ్రీ బి శ్రీనివాసాచార్య, శ్రీ బి వి. కులపతిరావు, శ్రీ

జయప్రదమైన 16వ సంయుక్త వారం



అశోక్ హైదరాబాదు — అమర్ చిలకలగూడ

రోజూ 3 ఆటలు: 2-30- 6-00- 9-30 నం.

త్వరలో

నవీన్ (బాంబే) — వెంకటలక్ష్మి (అమ్మం)

—ఇవి రిలీజ్

నేడే 2-30కు మ్యాట్నీతో పునఃప్రారంభం

ఏ.వి.ఎమ్ వారి

చేత మనసులు

దర్శకత్వం: కృష్ణన్ వంజు

హరనాథ్ రేలంగి, పద్మనాభం జమున, గీతాంజలి బేబి పద్మిని (ద్విపాత్రాభినయం)

రాజేశ్వరి టాకీస్ (సికింద్రాబాద్)

రోజూ: 2-30, 6.00 9.30

—ఇవి రిలీజ్

8 వ సంయుక్తవారం

రవిచిత్రా వారి

"పగసాధిస్తా" (తెలుగు)

కృష్ణ, విజయనిర్మల, రాజబాబు, రాజబాబు త్యాగరాజు, విజయనిర్మల, విజయలలిత, అనిత, సంధ్యారాణి, శుభలేఖలు, జ్యోతిలక్ష్మి, ఛాయాదేవి.

దీపక్ హైదరాబాద్ — చిత్రాంజలి సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-15, 6.30 9-30.

3వ వారం సరోజ్-వరంగల్

అంబెపిక్చర్స్ ప్యాలెస్-ఖమ్మం

—పూరా రిలీజ్

నేడే పునః ప్రారంభం

బాలాజీ చిత్రమందిర్ హైదరాబాద్

రోజూ 3 ఆటలు 2.30, 6.00, 9-30

6వ సంయుక్త వారం

కన్నులలో ప్రతిఫలించిన ప్రేమగాథ

ప్రసాద్ ప్రొడక్షన్

ఖిలోన

PRASAD PRODUCTIONS P. LTD. KHILONA EASTMANCOLOR

PRODUCED BY L. V. PRASAD — DIRECTED BY CHANDER VOHRA — MUSIC LAXMIKANT PYARELAL

సంగీతం లక్ష్మీకాంత్ ప్యారేలాల్

రామకృష్ణ 35 ఎమ్.ఎమ్ ఎయిర్ కండిషన్ హైదరాబాద్

సుధ మినర్వా మలిబు సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 3-00 6-15 9-30

ఫ్రీ లిస్టులు చెల్లవు

రాజశ్రీ పిక్చర్స్ వారి సమర్పణ

నేడే గొప్ప విడుదల

"కథారాణి"

శ్రీకణ్ణాంద మైన పాట

కుసుల్ చిత్రం

యాద్‌గార్



KUNAL CHITRA'S Yaadgar EASTMANCOLOR

మనోజ్ కుమార్, సూరజ్, పాండే, పేషోరా, కామినీకౌశల్, మెహమూద్ జూనియర్

సంగీతం లక్ష్మీకాంత్ ప్యారేలాల్

లిబర్టీ (హైదరాబాద్) — ప్రకాశ్ (కరీంనగర్)

రోజూ 3 ఆటలు: 3-30 6-30 9-30

మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్

2వ వారం

"రేఖాముఖాల ప్రేమకథ"

"కథానాయిక మొల్ల"

సుమధుర కావ్యం, పద్మకావ్యం, వాణీశ్రీ, గీతాంజలి

సుభాష్-ముషీరాబాద్

రోజూ 3 ఆటలు 2-30, 6 00, 9-30

అంజలి

రోజూ ఉదయం 10-30 ఆట

ప్రేమించిచూడు

ఎ. నాగేశ్వరరావు, రేలంగి, కాంతారావు, రాజశ్రీ.

రేటు: 50 పైసలు, రూ. 1/- 1-40, 1-80

నేడే మధ్యాహ్నం 2-00 గంటలకు విడుదల

Ramakrishna 70mm Air Conditioned

6 ఎకాడమీ అవార్డులు గెలుచుకున్న డాక్టర్ యివాగో

(1 గంటన్నర స్క్రీన్ పై 2 మైళ్ళు మించిన సంగీతం మంచి ఛాయా గ్రహణం మంచి దర్శకత్వం)

ఎమ్ జి ఎమ్:

"డాక్టర్ యివాగో"

(స్పెంజర్ ఎమ్ ఎమ్ ఆండ్ ఎల్)

ఆటల వేళలను గమనించండి

రోజూ 2.00, 6.00 9-30.

ప్రతి ఆదివారం ఉదయం 11.00 గంటల ఆట

21వ సంయుక్త వారం

రాజ్ ఖోసా వారి

'దోస్తీ'

సంగీతం లక్ష్మీకాంత్ ప్యారేలాల్

రాజేశ్ ఖన్నా, సుజిత్ కుమార్, లలితా పవార్, పేషోరా, కామినీకౌశల్

లత

(ఎయిర్ కూలు హైదరాబాద్)

రోజూ 3 ఆటలు 3.00 6.15 9-30

అలంకార్-(లాతూర్)

—ఇంటర్ ఎంటర్ ప్రైజెస్ రిలీజ్

శాంతి

జూన్ 12, 13, 14 తేదీలు

రోజూ ఉదయం 10.30 ఆట

"గృహలక్ష్మి"

కన్నడ

శాంతి, జయంతి రాజశేఖర్ అశ్వత్థ్ బాలకృష్ణ, వరకింహరాజు

నేడే గొప్ప విడుదల

ఈ చిత్రాన్ని చూస్తున్నంతసేపు మీకు మాతికోత్సాహాన్నిస్తుంది

సుబోధ్ ముఖర్జీ వారి

జంగ్లీ

(తూస్టుమన్ కలర్) (కొత్త ప్రింటు)

సైరాబాను, కమ్మీపూరీ, లలితాపవార్

జమరుద్-హైదరాబాద్

రోజూ 3-30, 6-30, 9-30

నేడే 3-30 కు గొప్ప విడుదల

ప్యార్ హి ప్యార్

కొత్త ప్రింటు

ధర్మేంద్ర, వైజయంతిమాల, మహమూద్, జూనియర్ మహమూద్

కల్పన

కవాడిగూడ

రోజూ 3-30, 6.30, 9.30

PLAZA

ఫోన్ 73655

నేడే చూడండి

ఆమె జీవితంలో ముగ్గురు పురుషులు ప్రవేశించారు. ఒకరు ఆమెను తీసుకు వెళ్ళడానికి- ఒకరు ఆమెను ప్రేమించడానికి- ఒకరు తంపడానికి

"వన్స్ అపాన్ ఎ టైమ్ ఇన్ ది వెస్ట్"

PARAMOUNT PICTURES PRESENTS A SERGIO LEONE FILM

ONCE UPON A TIME IN THE WEST

TECHNISCOPE - TECHNICOLOR - A PARAMOUNT PICTURE

ఆదివారం వరకు రోజూ 4 ఆటలు 11 30 3-30 6 30, 9.30

హాలు తిరుగుతుంది అడ్వాన్స్ బుకింగ్ లేదు.

టికెట్ ఇంటర్ కాను ప్రవేశపెడుతున్నాము రేటు రు. 2-00

8వ సంయుక్త వారం

పిలిం కార్స్

"పెహచాన్"

(తూస్టుమన్ కలర్)

నిర్మాత మరియు దర్శకుడు సోహన్ లాల్ కన్వార్

సంగీతం శంకర్ జైకిషన్

మనోజ్ కుమార్, బబిత, బల రాజ్ సాహ్ని, చాంద్ ఉస్మాని, శైలేష్ కుమార్, డెసీబరాని, లతబోస్.

దిల్‌షాద్ ప్యారడైజ్ హైదరాబాదు — (ఎయిర్ కూలు) సికింద్రాబాద్

ఆశ శాలిబండ హైదరాబాద్ — నోబుల్ మలేపల్లి హైదరాబాద్

ఆటలు: 3-15, 6-15, 9-30

అడ్వాన్సు బుకింగ్ దిల్ షాద్ ఉదయం 11.00 నుంచి 1.00 వరకు

మిగతా థియేటర్లలో ఆటల వివరాలు

విజయ శ్రీనివాస్ మోహన్ లాతూరు పరంగల్లు విజాపూరాదు

దిల్ షాద్ రిలీజ్

రాజేశ్వర్

నేడు ఉదయం 11-00 గంటల ఆట

కీలు గుర్రం

ఏ. నాగేశ్వరరావు అంజలిదేవి

కమల్-హైదరాబాద్

నేడే చూడండి

ఉదయం 11-00 గం

తోడికోడళ్ళు

కా: ఎ. నాగేశ్వరరావు సావిత్రి రేలంగి, సూర్యకాంతం, రాజబాబు

8వ సంయుక్త వారం!

వెంకటేశ్-హైదరాబాద్ ఎయిర్ కండిషన్

సెలెక్ట్-బోలారం

రోజూ 3 ఆటలు 2.30, 6.00, 9 30

శ్రీదుర్గాకళామందిర్-పరిగి

NATARAJ 70 MM

4వ వారం

జంటనగరాలలో ప్రేక్షకులు ప్రతి ఒక్కరూ పొగుడుతున్న కాస్మోపోలిటన్ చిత్రాన్ని చూడండి ఆనందించండి

The wild ones bet their lives against a fortune in gold!

MGM presents AN ITALO ZINGARELLI PRODUCTION starring PETER GRAVES · JAMES DALY BUD SPENCER · NINO CASTELNUOVO and TETSURO TAMBA

"The Five Man Army"

METROCOLOR

రోజూ 3.30, 6 30, 9.30

తమపరిమార్పు రాక్షసి కల్పనలించిన

"ప్లేర్ అప్"

SANGEET DELUXE 70mm

నేడే మధ్యాహ్నం 3-30కు విడుదల

"పదర్శదూలాలు" ఎదురు ప్రణయ లీలాల చిత్రరాజపు చిత్రం



'దిసీక్రెట్ లైఫ్ ఆఫ్ ఏన్ అమెరికన్ వైఫ్'

(కలర్ బై డీలక్స్)

రోజూ 3-30, 6-30, 9-30

నేడే చూడండి! నేడే చూడండి!!

సాహిణి ప్రొడక్షన్స్

బండ రాముడు

(కొత్త ప్రింటు)

దర్శకత్వం పి. పుల్లయ్య — సంగీతం దక్షిణామూర్తి

ఎన్. టి. రామారావు, రేలంగి, రాజబాబు, రమణారెడ్డి

సావిత్రి, సూర్యకాంతం

సాగర్-హైదరాబాద్

రోజూ 2-45, 6-30, 9-30

కాయగూరి పిక్చర్స్ రిలీజ్

10వ సంయుక్త వారం

కుటుంబాలకు వినోదమిచ్చే చిత్రం



బసంత్-హైదరాబాదు

ఆటలు: 2-30 6-00, 9-30.

మందర్-అమ్మంమెట్ — శ్రీ విద్యా పిక్చర్స్ రిలీజ్

2వ వారం

మూవీ ప్రొడక్షన్స్

"పాండవ వనవాసం"

(తెలుగు)

ఎన్.టి. రామారావు, ఎస్. వి. రంగారావు కృష్ణకుమారి, సావిత్రి, సంధ్య, హేమమాలిని, దూలిపాళ

దర్శకుడు కె. కామేశ్వరరావు బి.ఎ

నిర్మాత ఎ ఎస్. ఆర్. ఆంజనేయులు

డ్రీమ్‌ల్యాండ్-సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు 2.00, 6.00, 9-30 గంటలకు

—ఎస్.ఎన్.ఎ.పి రిలీజ్

నేడే చూడండి — నేడే చూడండి

అన్నపూర్ణ పిక్చర్స్ వారు నిర్మించిన వాటికి నేటికి ఎప్పటికి ఆంధ్ర ప్రజలచే అత్యుత్తమ చలన చిత్రముగా కొనియాడబడుచున్న

అన్నపూర్ణ పిక్చర్స్ — దొంగరాముడు

నిర్మాత డి. మధుసూదనరావు — దర్శకత్వం కె. వి. రెడ్డి బి. ఎ.

కా: ఏ. నాగేశ్వరరావు ఆర్. నాగేశ్వరరావు రేలంగి, సావిత్రి, జమున, సూర్యకాంతం

సంగం-(సికింద్రాబాద్, హైదరాబాద్)

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

నవయుగ

నేడే చూడండి — నేడే చూడండి

చుండ్రు సూర్యనారాయణ సమర్పించు శ్రీవిజయరాణి కంబైన్స్

ఖిడ్గవీర



నిర్మాతలు! జె.యం.కృష్ణంరాజు కె.శోభనాచలం

దర్శకత్వం: జి విశ్వనాథం

సంగీతం: టి.వి.రాజు

తా:- కాంతారావు, చంద్రమోహన్, త్యాగరాజు, రాజనాల, బాలకృష్ణ, రాజశ్రీ, జ్యోతిలక్ష్మి, మీనాకుమారి వగైరా

ప్రభాత్ రీగల్ అప్సర అలంకార్ లక్ష్మి

హైదరాబాద్ సికింద్రాబాద్ లాల్ దర్వాజ సికింద్రాబాద్ వరంగల్

ఆదివారం వరకు 4 ఆటలు: 12-00 3,-15, 6.15, 9-30

—ఉషా రిలీజ్

బసంత్-హైదరాబాద్

నేడు ఉదయం 10 30 ఆట

ప్రేమించిచూడు

శ్రీ గోపీశ్వరరావు, జగ్గయ్య, కెలంగి, సుమ్మడి, కాంచన, రాజశ్రీ, సూర్యకాంతం

టికెట్లు: 0.50, 0-75, 1.00, 1.50, 2-00

కళాశాలల నాణ్యత తరగతిసిబ్బంది సమస్యలపై విద్యామంత్రి హామీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 11

తెలంగాణా ఎయిడెడ్ కళాశాలల నాణ్యతతరగతి ఉద్యోగుల సమస్యలను, రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వారం, పది రోజులలో ఏర్పాటుచేసే సమావేశంలో చర్చించి సాధ్యమైనంతవరకు పరిష్కరిస్తారు.

ఈ విషయమై విద్యామంత్రి హామీనూ విద్యాశాఖ కార్యదర్శి, విద్యాశాఖాధిపతి రాష్ట్ర గుర్తింపు తిరస్కరణ అధికారులను కూడా ఈ సమావేశానికి ఆహ్వానిస్తామని అందులో ఉద్యోగుల సమస్యలను చర్చించి సాధ్యమైనంతవరకు పరిష్కరిస్తామని అన్నారు.

నేటి సాయంత్రం అన్వార్ ఉలూమ్ కళాశాలలో జరిగిన తెలంగాణా ఎయిడెడ్ కళాశాల వార్షికి సమావేశానికి ప్రారంభోపన్యాసం జరుపుతూ మంత్రిపై విధంగా పేర్కొన్నారు.

విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా పెన్షన్ యూనియన్ లను ఏర్పరచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ వచ్చే సమావేశంలో ఒక బిల్లు ప్రవేశపెట్టాలని సంబంధించిన సమావేశానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

హైదరాబాద్‌కంటే ప్రేక్షకులు అధికంగా వస్తున్నారు

PRABHAT CIRCUS

పెరేడ్‌గ్రౌండ్—సికింద్రాబాద్‌లో

ఫోన్ నంబరు. 76000

రోజూ 2 ఆటలు: 6.30, 10-00.

ప్రతి శని, ఆదివారం మధ్యాహ్నం 3-00 గంటలకు మ్యాట్నీ షో

ప్రభాత్‌సర్కస్ వారి ప్రత్యేక ఫీట్లు

మీరిదివరకెన్నడూ చూడని... పెల్ పై ఏనుగు పవారి
మీరిదివరకెన్నడూ చూడని... బాలిచే జీప్ జంప్
మీరిదివరకెన్నడూ చూడని... 40 అడుగుల ఎత్తుల తాటిపై పులి నడుచుట
మీరిదివరకెన్నడూ చూడని... ఒక కాలుపై ఏనుగు నిలబడుట
మీరిదివరకెన్నడూ చూడని... సెట్ లేకుండా హై లెవిడ్ ఫీట్లు

150 మంది కళాకారులు 16 ఏనుగులు, 25 సింహాలు, పెద్దపులులు, 20 గుఱ్ఱాలు, 15 ఒంటెలు హిప్పో అనేక క్రూరజంతువులతో సర్కస్‌ను ప్రదర్శించుచున్నాము

ప్రభాత్ సర్కస్

టికెట్లు. రూ 4.00, 3.00, 2.00, 1.00,

3 మరియు 8 సంవత్సరాల మధ్య వయస్సు పిల్లలకు హాఫ్ టికెట్లు

ఉ: 8-00 నుండి మధ్యాహ్నం 12.00 గంటల మధ్యన

రు: 4, 3, క్లాసులకు అడ్వాన్స్ బుకింగ్

(IZRA)

వై. ఎమ్. సి. ఏ. ఆధ్వర్యాన వాలీబాల్ పోటీలు

హైదరాబాదు, జూన్ 11

హైదరాబాదు వై. ఎమ్. సి. ఏ. ఈ నెల 26 నుండి వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు పురుషులకు స్త్రీలకు వేరువేరుగా నిర్వహిస్తుంది. ఎంట్రీలు జూన్ 18 లోగా చేరాలి. జూన్ 18 నుండి యీతి పందెములనుకూడ నడుపుతుంది. దీనికి ఎంట్రీలు జూన్ 15 కు చేరాలి. తతిమా వివరాలు హైదరాబాదు వై. ఎమ్. సి. ఏ. సెక్రటరీనుండి తెలుసుకొనవచ్చు.

క్రీడాభూమి

వరల్డుకప్ ఫుట్‌బాల్

పెరూపై పశ్చిమ జర్మనీ గెలుపు

ములర్ రెండవ హాట్‌ట్రిక్

మెక్సికోసిటీ, జూన్ 10

మెక్సికోలో జరుగుతున్న వరల్డుకప్ ఫుట్‌బాల్ పోటీలలో పశ్చిమజర్మనీ ప్రపంచ్ సోకర్ ఆటగాడు గెర్డ్ ములర్ హ్యాట్రిక్ పరుపగా మూడు మూడు గోలులు చేసి ఈ పోటీలలో రెండవ హాట్ ట్రిక్‌ను సాధించాడు. పశ్చిమజర్మనీ పెరూను 3-1 గోలులలో ఓడించింది.

పెరూ కాంస్యపతకపు పోటీలు ప్రత్యేకతతో అడుతుంది. ప్రపంచకప్ మూడవ గ్రూపు పోటీలలో గా పెరూను 3-2 గోలులతో ఓడించిన బల్గేరియా యింగ్లాండు చెకోస్లోవేకియాలతో డ్రా అయినందున క్వార్టర్ ఫైనల్సుకు చేరుకోలేదు.

ఈగ్రూపుపోటీలలో అందరికంటే బాగా కనిపించిన సమాటగా ఉరుగ్వేను స్వీడన్ 1-0 గోలులతో ఓడించిన స్వీడన్ ఆటగాడు ఓగ్రాహ్న్ గోలుచేసాడు.

ఆదివారంనాడు పశ్చిమజర్మనీ ఎల్ సాల్వడార్‌ను 2-0 గోలులతో ఓడించి క్వార్టర్ ఫైనల్సుకు చేరుకుంది.

ఒడించి ఫైనల్సుకు చేరుకున్నారు.

డి. ఎమ్ ఆర్ ఎల్ కు బ్రేక్ గోలు రెండుగోలులు చేయగా బ్రేక్ ఫుట్ జట్టువారి సెల్ఫర్ ఫ్రాంక్ స్వామి ఒక గోలు చేసారు. బ్రేక్ ఫుట్ జట్టు ఎక్స్‌ట్రాటైమ్‌లో పట్టు ఆడి తిన గోలులతో బలమైనజట్టు పోలండ్ పై గోల్ చేసాడు దీనితో డి. ఎం ఆర్. ఎల్ కు మరో గోలు లభించగా, డి ఎమ్ ఆర్. ఎల్ పోలండ్‌లో ఆల్ టైమ్ జట్టుతో ఆడుతారు

సింహళం పోటీలకు భారతీయ బాలురు ఎంపిక

న్యూఢిల్లీ, జూన్ 11

భారత సింహళ దేశాలమధ్య జరుగబోయే ఆటల పోటీలలో పాల్గొనడానికి భారతి వైమానికదళ పిల్లలకు పిల్లల విద్యాభోధనం పాఠశాలలు మరియు నుంచి ఈ క్రింది ఇద్దరు విద్యార్థులను ఎన్నిక చేసుకున్నారు.

1 కెప్టెన్ కె.ఎస్. ఎమ్ పాణికర్ కుమారుడు సుధాన్ పాణికర్

2 ఫ్లైట్ లెఫ్టినెంట్ హర్బన్ సింగ్ కుమారుడు భూపీందర్ సింగ్. ఈ ఆటల పోటీలు కొలంబోలో ఈ సంవత్సరం సెప్టెంబరు నెలలో జరుగుతాయి. ఈ పోటీలలో పాల్గొనడానికి భారతదేశం తరపున 14మంది ఆటగాళ్ళను ఎన్నిక చేశారు వీరిలో నలుగురిని ఢిల్లీ నుంచి ఎన్నిక చేశారు.

బేక్‌సైట్ హైలాండ్ డి.ఎం.ఆర్.ఎల్ కు గెలుపు

హైదరాబాదు, జూన్ 11

నేడు ఆల్ విన్ పోలో గ్రౌండ్సు లో జరిగిన ఫుట్ బాల్ టోర్నమెంటు సెమీఫైనలులో డి. ఎమ్ ఆర్ ఎల్ బేక్ సైట్ హైలాండు పై 1 గోలులతో

లీగ్ హాకీ పోటీలలో ఇ. ఎం. యి. సెంటర్ విజయం

హైదరాబాదు, జూన్ 11

నేడు జుబ్లీహిల్స్ మైదానంలో జరిగిన లీగ్ హాకీ ఛాంపియన్ షిప్ పోటీలలో ఇ ఎమ్ యి సెంటర్ బౌలింగ్ సెంట్రల్ రైల్వే హెడ్ క్వార్టర్స్ జట్లను 4-1 గోలులతో ఓడించింది.

యి ఎమ్ యి జట్టు ఆటగాడు ఎక్కా ఆట ప్రారంభమైన రెండు నిమిషంలోనే మొదటి గోలు చేసాడు అయితే రైల్వే జట్టు ఆటగాడు హిరాసింగ్ వెంటనే ఎదురుగోలు చేసి స్కోరు సమం చేసాడు.

ఆట రెండవభాగంలో ఇ ఎమ్ యి. ఆటగాడు జార్జియల్ సింగ్ రెండు నిమిషంలో తిమ్మ జట్టు రెండవగోలు సాధించగా బ్రాడ్ 10వ నిమిషంలో మరి శివ నిమిషంలో మరొక గోలు చేసి స్కోరును 4-1 కు పెంచాడు

తమిళనాడుకు జూనియర్ హాకీ చాంపియన్ షిప్

న్యూఢిల్లీ, జూన్ 11

నేడు ఆల్ ఇండియా జూనియర్ హాకీ చాంపియన్ షిప్ ఫైనల్స్ పోటీలలో తమిళనాడు పంజాబును 2-0 గోలులతో ఓడించి జూనియర్ షిప్ గెలుకొంది

తమిళనాడు సెంటర్ ఫార్వర్డు బల్లి ఆట ప్రారంభమైన 10వ నిమిషంలో ఒక గోలు చేయగా, రెండవ భాగం 25వ నిమిషంలో ఎడమ ఫార్వర్డు రెండవగోలు చేసాడు

తమిళనాడు జట్టు ఆట ప్రారంభం నుంచి ఆలోచనతో ఆడి చక్కని మార్పును ప్రదర్శించారు.

పెనాల్టీ జట్టు పట్టులేదుపై కొన్ని అవకాశాలు కార్నర్లు సంపాదించినప్పటికి తమిళనాడు వారి ప్రయత్నాలను సాగనివ్వలేదు.

తమిళనాడు మొదటి భాగంలో రెండు మంచి అవకాశాలను పోగొట్టుకొంది మెనూరుగోలుకీపరు అతి చాకచక్యంగా వారి ప్రయత్నాలని విఫలం చేసాడు.

తరువాతి తమిళనాడు విజృంభించి 2 గోలులను కొట్టి విజయం చేపట్టి చాంపియన్ షిప్‌ను సాధించింది.

18 లక్షల రూపాయల బంగారం స్వాధీనం

ఏలూరు, జూన్ 11 (పి. టి. ఐ)

ఏలూరుకు పడమటిమిది మైళ్ళదూరంలో ఉన్న పూళ్ళ గ్రామంలో పడమటిమిది ఎనిమిది లక్షల రూపాయల విలువచేసే ఎనిమిది వందల డెబ్బది ఆరు బంగారు బిస్కెట్లను ఒక ఇంటిలో జిల్లా నుండి సెంట్రల్ ఎక్సైజ్ శాఖవారు పట్టుకున్నారు. ఈ బంగారు బిస్కెట్లపై పన్ను ఎగ్గొట్టబడ్డాయి ఈ సందర్భంగా ముగురు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది.

నేడే ఉదయం 11-45 కు విడుదల

ప్రతి పోలీసు కిడ్నాప్

దేశాన్ని పీడిస్తున్న ప్రమాద సమస్యను లక్షీకరించిన చిత్రం

కొంతమంది రాక్షసుడు అని కొంతమంది విలన్ అని కొంతమంది రిపబ్లిక్ అని అతనిని పిలుస్తారు

యీ వ్యక్తి ఎవరు?

ఈ రోజే వెండితెరపై చూడండి.

ఎల్ టి టి పిలింస్

"జహాఁ ప్యార్ మిలే"

(ఈస్టుమన్ కలర్)

నిర్మాత దర్శకత్వం: లేఖ్‌టాండన్

సంగీతం శంకర్ జైకిషన్

నిర్వహణ: అబ్రార్ ఆల్వీ

శశికపూర్, హేమమాలిని, నాజ్ అంజలిక్రిదం జెబ్ రహ్మాన్, హెలెన్ నాజర్ హుసేన్ ఖన్నా కవల్ కపూర్, జీవన్, నరేంద్రనాథ్

విక్రాంతి — ఎయిర్ కండిషను హైదరాబాద్

సుధ — పాలిబండ హైదరాబాద్

అజంతా — సికింద్రాబాద్

12వ తేదీ శుక్రవారం నుంచి 14వ తేదీ ఆదివారం వరకు

రోజూ 4 ఆటలు: ఉదయం 11-45 3-00, 6-15, 9-30

అడ్వాన్స్ బుకింగ్

విక్రాంతి: ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సాయంత్రం 4 గంటల నుంచి 7 గం॥ వరకు

ఇతర థియేటర్ లలో ఆటల సమయాలలో

—రాజశ్రీ పిక్చర్ (ప్రై) లిమిటెడ్ రిలీజ్

Printed by K. R. Pattabhiram B A. for the Proprietors of the Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastry